## నేడు పలు గ్రామాల్లో ఎమ్మెల్యే చల్లా ప్రచారం

దామెర/ఆత్మకూరు, నవంబర్ 7 : దామెర, ఆత్మకూరు మండలాల్లో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. దామెర మండలంలోని దమ్మన్నపేటలో ఉదయం 6 గంటలకు, ఓగ్లాపూర్‌లో 7 గంటలకు, పసరగొండలో 8గంటలకు, పులుకుర్తిలో 9గంటలకు ప్రచారం చేయాలన్నారు. అలాగే, ఆత్మకూరు మండలంలో సాయంత్రం 5 గంటలకు కామారం, 6 గంటలకు తిరుమలగిరి, 7 గంటలకు ఆత్మకూరు గ్రామాల్లో చల్లా ధర్మారెడ్డి ప్రచారం చేస్తారని పార్టీ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని కోరారు.



చల్లా ధర్మారెడ్డికి మద్దతు తెలుపుతున్న హమాలీ కార్మికులు

## ఎమ్మెల్యే చల్లాకు హమాలీల మద్దతు

పరకాల, నవంబర్ 7: అన్ని వర్గాల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని, రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం ఖాయమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల, వెల్లంపల్లి, నడికూడ మండలం కౌకొండ గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. హమాలీ కార్మికులు మద్దతు తెలుపడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కమల్, జే వేణు, బీ ఓంకార్, బీ రమేశ్, ఎం రాజు, ఎం సంతోష్, జే సాంబయ్య, ఎం భిక్షపతి, పీ రఘుపతి, బీ భద్రయ్య, పీ నవీన్, జీ మహేశ్ పాల్గొన్నారు.

## చెక్‌పోస్టుల్లో కలెక్టర్ తనిఖీ



నడికూడ: చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నడికూడ/ఆత్మకూరు, నవంబర్ 7 : ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలో పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ మంగళవారం తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా నగదు, మద్యం, బంగారం తరలిస్తే వెంటనే స్వాధీనం చేసుకుని ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు అప్పజెప్పాలని అధికారులను ఆదేశించారు. కాగా, సోమవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీలో ఒకరి నుంచి రూ.3లక్షలు, మరొకరి నుంచి రూ.2.20లక్షలు స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో తనిఖీ కచ్చితంగా చేయాలని వారు సూచించారు. అలాగే, సాయంత్రం పరకాల సీఐ జూపల్లి వెంకటరత్నం చెక్‌పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. అలాగే, ఆత్మకూరు మండలం కటాక్షపురం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును కూడా కలెక్టర్, అదనపు కలెక్టర్లు తనిఖీ చేశారు.

**దుర్గంపేట పోలింగ్ బూత్ తనిఖీ**

దామెర : మండలంలోని దుర్గంపేట గ్రామంలోని 113వ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సిక్తాపట్నాయక్ రాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో తీసుకుంటున్న చర్యలను తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవిని అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆమె వెంట ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

## 'చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకుంటాం'



మరియపురంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

గీసుగొండ, నవంబర్ 7: పరకాల ఎమ్మెల్యేగా మూడోసారి చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకుంటామని మండల యూత్ అధ్యక్షుడు శిరిశే శ్రీకాంత్ అన్నారు. మండలంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు మంగళవారం మరియపురంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల నాయకుడు కొల్పుల కట్టయ్యతో కసి శ్రీకాంత్ మాట్లాడుతూ గీసుగొండ మండల ప్రజలు బీఆర్ఎస్‌వైపే ఉన్నారన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితోనే పరకాల అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో మరియపురం సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, సర్పంచ్‌లు నాగేశ్వర్‌రావు, ప్రకాశ్, మల్లారెడ్డి, బాబు, అనిల్, జైపాల్‌రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు ముంత రాజయ్య, శ్రీనివాస్, శివకుమార్, గోలి రాజయ్య, వీరేందర్, స్వామి, రవీందర్ గుగులోత్ రాజు పాల్గొన్నారు.



నడికూడ : పార్టీలోకి యువతను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ : కాంగ్రెస్ నేత రామన్నను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా

# బీఆర్ఎస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్

- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- పార్టీలోకి వలసల వెల్లువ

నడికూడ, నవంబర్ 7 : ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలోకి తరలి వస్తున్నారని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌తోనే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. మండలంలోని పులిగిల్ల, రాయపర్తి గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. వారిని ఎమ్మెల్యే పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 ఏళ్లలో చేసింది ఏమీ లేదన్నారు. ఆనాడు ఎవరూ చేయలేని అభివృద్ధిని పదేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలు, బీజేపీ మత రాజకీయాలు నచ్చకనే నాయకులు ఆ పార్టీలను వీడుతున్నారన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం యువత ముందుండాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో రాయపర్తి గ్రామానికి చెందిన అల్లం శ్రీనివాస్(కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు), రాసమల్ల కొమురయ్య(కాంగ్రెస్ మాజీ వార్డు సభ్యుడు), కోరెం శ్రీనివాసరెడ్డి(బీజేపీ సీనియర్ నాయకుడు), అల్లం సారయ్య(మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు), కిన్నెర తిరుపతి(కాంగ్రెస్ నాయకుడు), మాచబోయిన రాంపండు, రామస్వామి, వీర్ల ఇస్తరి, ఓదెలు, చిదిరిక సాంబయ్య, అల్లం శివ, కుక్కల శివ, సంగెం పరమేశ్, కిన్నెర రాజు, వీర్ల శ్రీనివాస్‌తో పాటు పులిగిల్లకి చెందిన కుక్కల సంతోష్, రంజిత్, రాకేశ్, ఎదులాపూర్ నితీశ్, కుక్కల సందీప్, మోటుపోతుల సమ్మయ్య, సురబు వినయ్, కుక్కల శ్రీకాంత్, ఎండీ షేముషారుద్దీన్, పర్శ రమేశ్, బొల్లె వెంకటేశ్, రాజు, ఇనుగాల వంశీ, బోగం కిశోర్, శ్రీకాంత్, రాజేశ్, గజ్జ మనిరాజ్, బోగం అన్వేశ్, దాసరి రాహుల్, బొల్లె శ్రావణ్, ఇనుగాల అభి, బెతు శ్రీకాంత్, జక్కుల వినయ్, ప్రణయ్, కుక్కల రమేశ్, చెలిక నగేశ్, కాసు సంతోష్, మెండి సురేశ్, పంజాల సారంగపాణి, సంతోష్, వినయ్ తదితరులు ఉన్నారు.

**సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి**

గీసుగొండ : ప్రభుత్వ సంక్షేమ పథకాలే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలం మచ్చాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యుడు నమిండ్ల రామన్న మంగళవారం సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్ ఆధర్యంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మోసపూరిత కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. కార్యక్రమలో పార్టీ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, ఎంపీటీసీ రజిత, సర్పంచులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన నాయకుడినే గెలిపించాలి

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి
- జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం





పరకాల : చల్లా జ్యోతికి బొట్టుపెట్టి ఆహ్వానిస్తున్న మహిళా, (ఇన్‌సెట్‌లో) వృద్ధురాలికి కారు గుర్తును చూపెడుతున్న చల్లా జ్యోతి

పరకాల, నవంబర్ 7: నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన నాయకుడు చల్లా ధర్మారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి చల్లా జ్యోతి కోరారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గడపగడపకూ బొట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి, ఆమె ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం లక్ష్మీపురం కూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో చల్లా జ్యోతి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దపీట వేస్తూ వారి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పనిచేశారన్నారు. ఆయనను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి సీఎం కేసీఆర్‌కు కానుక ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ, కౌన్సిలర్లు చందుపట్ల సుజాత, శనిగరపు రజిని, మార్క ఉమాదేవి, జడ్పీటీసీ మొగిలి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నేతాని శ్రీనివాస్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు గురిజపల్లి ప్రకాశ్ రావు, ఆముదాలపల్లి అశోక్, మునిగాల సురేందర్‌రావు, పల్లెబోయిన రాజు, సురేశ్ పాల్గొన్నారు.

**ఆత్మకూరులో దివ్యాంగుల ప్రచారం**


ఆత్మకూరు : దివ్యాంగులను అన్ని విధాలుగా గుర్తించి, వారి బాగోగులు చూస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్సేనని ఎన్‌పీఆర్‌డీ ఇండియా దివ్యాంగుల హక్కుల మండల అధ్యక్షుడు పెండ్యాల భిక్షపతి అన్నారు. బీఆర్ఎస్‌కు మద్దతుగా మండల కేంద్రంలో దివ్యాంగులు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భిక్షపతి మాట్లాడుతూ గతంలో రూ.500 ఉన్న పింఛన్‌ను కేసీఆర్ రూ.3016 చేశారన్నారు. తొమ్మిదేళ్లలో కేవలం దివ్యాంగుల పింఛన్ కోసం రూ.10,300 కోట్లు ఖర్చు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మళ్లీ ప్రభుత్వం ఏర్పడితే రూ.6వేలు ఫించన్ ఇస్తారని తెలిపారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రంలోనే దివ్యాంగుల పింఛన్ రూ.600 మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు వనపర్తి రాజు, గోల్కొండ అజయ్, కోడెపాక కుమారస్వామి, పీ రమేశ్ పాల్గొన్నారు.

**దామెర మండలంలో..**

దామెర : ప్రతిపక్షాలకు దిమ్మతిరిగేలా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చి, ఆశీర్వదించాలని దామెర మండలం పులుకూర్తి ఎంపీటీసీ గోవిందు సంధ్యాఅశోక్, ఓగ్లాపూర్ గ్రామ అభివృద్ధి చైర్మన్ కేతిపల్లి శ్రీధర్‌రెడ్డి కోరారు. ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కారు గుర్తు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎడ్లగోపాల్, కిన్నెర రమేశ్, ప్రధాన కార్యదర్శులు కొత్త భాస్కర్, అఖిల్‌పాషా, దండు రాజు, కుంటమల్ల రాజు, ఓంకార్, అదులాపురం శోభన్‌బాబు, ఉపసర్పంచ్ ఆకుల కుమారస్వామి, కీసర రమేశ్, చెన్న వెంకన్న పాల్గొన్నారు.



ఆత్మకూరు : మండల కేంద్రంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న దివ్యాంగులు



దామెర : పులుకుర్తి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి, కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు